పంజాబులో

ఐక్య ప్రజాసంఘటన ప్రభుత్వానికి నిరంకుశాధికారుల అవరోధాలు

పంజాబులో శ్రీ గుర్నాంసింగ్ నాయకత్వాన ఏర్పడిన ప్రజాఐక్యసంఘటన ప్రభుత్వం మార్చి 8 న ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సంఘటనలో సంత్ అకాలీదళ్, జనసంఘ్, కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, మాస్టర్ అకాలీదళ్, రిపబ్లికన్‌పార్టీ, యస్. యస్. పి. వున్నాయి.

స్పీకరు ఎన్నిక జరిగేరోజు (మార్చి 21) ప్రజా ఐక్యసంఘటన, కాంగ్రెస్ - ఈరెండు మొట్టమొదటిసారి తమ బలాబలాలు తేల్చుకోవలసి వచ్చింది. ఏకా ఐక్యసంఘటన అభ్యర్థి శ్రీ జోగిందర్ సింగ్‌మన్ జగజిత్ సింగ్‌ను మూడు ఓట్ల తేడాతో ఓడించడంతో కాంగ్రెస్ పరాజయం పొందింది.

ఐతే ఇక్కడ ఒక విషయం గమనించాలి. అంతక్రితం ప్రజా ఐక్యసంఘటనకు చెందిన ఒక శాసనసభ్యుడు కాంగ్రెస్‌లో చేరాడు. మరో ఇద్దరుతనఎన్నికలో కాంగ్రెస్‌తో చేతులు కలిపి, వారు ప్రతిపాదించిన అభ్యర్థికి ఓటుచేశారు. అయితే కాంగ్రెస్ శాసనసభ్యులు ముగ్గురూ ప్రజా ఐక్యసంఘటనలో అభ్యర్థికి ఓటుచేయడంవల్ల అతను గెల్వగలిగాడు.

కాంగ్రెసు ఓటమి

కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలో కొనసాగి, ప్రజలకది సేవ చేయాలని కోరుతూవున్న సామాన్యప్రజాసీకం కాంగ్రెస్ ఓటమికి మహదానందం చెందారు.

మంత్రివర్గం ఏర్పడి కొద్దిరోజులే అయినప్పటికీ, అది చేసిన కొన్ని నిర్ణయాలు ప్రజల ఉత్సాహాన్ని రేకెత్తించింది, ఆ నిర్ణయాలవల్ల ప్రజాబాహుళ్యం తమ హర్షాహర్షామోదాలు వ్యక్తం చేశాయి.

1. అయిదెకరాలు అంతకు లోపు విస్తీర్ణంకల కమతాలపై భూమిశిస్తును రద్దుచేయాలని మంత్రివర్గంనిర్ణయించింది.దీన్నిఅమలు జరపడంతో ప్రభుత్వం ప్రస్తుత శాసనసభ సమావేశంలోనే బిల్లు ప్రవేశపెట్ట మన్నది.

2. పట్టణంలో ప్రజాసామాన్యంపై పన్నులభారం తగ్గించేందుకై వృత్తిపన్నును రద్దుచేయాలనీ, ఆస్తిపన్నును ఇంటిపన్నుతో కలసివేయాలనీ నూతన మంత్రివర్గం నిర్ణయించింది.

3. అఖిల పార్టీ అభివృద్ధి పన్ను సలహా సంఘ నివేదికను ప్రకటించడానికి ప్రభుత్వం నిశ్చయించిందనీ, దాని సిఫార్సులనుఅమలు జరుపగలమనీ విద్యుచ్ఛక్తి ఇరిగేషన్ మంత్రి శ్రీ లచ్‌మన్‌సింగ్ ప్రకటించారు. పంజాబు రైతాంగం చాలా రోజులుగా వెలిబుచ్చుతున్న కోర్కెను మంత్రివర్గ నిర్ణయం తీర్చగలదు. వారిపై కొంత పన్నుల భారం తగ్గించడానికి ఇది తోడ్పడగలదు.

4. ఆహార ధాన్యాలు నిల్వచేసిన వారికి ఏడు రోజుల వ్యవధి ఇస్తున్నామనీ, తాము దాచిన ధాన్యాన్ని ఈలోగా మార్కెట్‌లోకి తీసుకరాకపోతే వారు తగిన శిక్ష అనుభవించక తప్పదనీ ఆహారమంత్రి మేజర్ జనరల్ రాజేందర్‌సింగ్ మార్చి 23 న ప్రకటించారు.

5. పంజాబు సంయుక్త శాసనసభా సమావేశంలో గవర్నరు ధర్మవీర ప్రసంగిస్తూ రాష్ట్రపతి ఎగువసభను రద్దుచేయడానికి రాష్ట్రప్రభుత్వం తలపెట్టిందనీ, ఇందువల్ల రాష్ట్రానికి చాలా డబ్బు పొదుపుచేసినవారమవుతామనీ చెప్పారు.

6. మార్చి 23 న భగత్‌సింగ్ దినం జరిగినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్ సింగ్ ప్రజా ఐక్యసంఘటన ఏర్పాటు చేసిన ఒక బ్రహ్మాండమైన మృతవీరుల స్మారక సభలో ప్రసంగిస్తూ, ఇలా చెప్పారు:

"డిప్యూటీ కమిషనర్లు (కలెక్టర్లు), పోలీస్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటుల అధినేతలు తమ ఇబ్బందులను గురించి చెప్పుకొనడానికి వచ్చే ప్రజలను కలుసుకొని మాట్లాడడానికి రోజుకు 1 గంట కేటాయించవలసిందిగాను, వారి ఇబ్బందులను తీర్చడానికి సత్వరచర్యలు తీసుకోవలసిందిగానూ, ప్రభుత్వం ఆదేశించింది.

ఈ అధికారులు చేసే నిర్ణయాలు తమకు తృప్తికరంగా లేకపోతే,ప్రజలు జిల్లాల నిహాసంఘాలకు వెళ్ళి ఆ విషయం వేదింపవచ్చు. అక్కడ న్యాయం జరగలేదనిలోస్తే లండీషర్‌లోని ఇబ్బందుల విచారణ శాఖ డైరెక్టరు వద్దకు వెళ్ళవచ్చు.

ప్రభుత్వం తీసుకొన్నపై నిర్ణయాల పట్ల ప్రజలలోని అన్ని తరగతుల వారు హర్షం ప్రకటించారు అయితే, ఆందోళనకరమైన కొన్ని విషయాలను గూడ ఇక్కడ గమనించడం అవసరం. వీటిని సకాలంలో అరికట్టకపోతే, ఇవి ప్రజలలో తీవ్ర ఆశాభంగం వ్యాపించడానికి అవకాశముంది.

కేసుల ఉపసంహరణ

ఇటీవల ఆందోళన సందర్భంలో పోలీసులుపెట్టిన కేసుల నన్నిటినీ ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ విధానాలను నిర్ణయించే ఐక్య ప్రజా సంఘటన సమన్వయ కమిటీ సిఫార్సు చేసింది. ఇలాంటి కేసులు అనేకమంది విద్యార్థినాయకులపై, నంగల్ మొదలగున చోట్ల యూనియన్ నాయకులపైన సాగుతున్నాయి. సంయుక్త శాసనసభ సమావేశంలో గవర్నరుచేసిన ప్రసంగంలో ఈ కేసుల సమస్య ప్రస్తావించబడినప్పటికీ కేసులు ఉపసంహరింపబడతాయనే ఖచ్చితమైన హామీలేదు

గవర్నరు అన్నమాట లివి ;

"గతంలో వివిధ ఆందోళన సపరర్యంలో పెట్టబడిన కేసుల్ని పరిశీలించి, ప్రజలలో సుహృద్భావమూ సామరస్యమూ నెలకొల్పడానికీ, ఈకేసుల్లోఏవైనాఉపసంహరించే విషయం నిర్ణయించడానికై వాటిని పరిశీలించడం జరుగుతుంది దీనితోప్రజలు ఏమాత్రమూ తృప్తిపడరు.

ప్రభుత్వ యంత్రాంగంలోని ఉన్నతాధికారులు ఈ కేసుల ఉపసంహరణను వ్యతిరేకిస్తున్నారని వార్తలు సూచిస్తున్నాయి. ఈ కేసులు దౌర్జన్య చర్యలకు సంబంధించినవి కాబట్టి వీటిఉపసంహరించడానికి వీలులేదని వీరివాదన. ఇది అన్ని రాష్ట్రాలలోనూ నిరంకుశాధికారులు మామూలుగా తెచ్చేవాదనే. బీహారు, బెంగాల్, మద్రాసు, కేరళ రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఈ నిరంకుశాధికారుల మాటను తోసివేశాయి. కేసుల ఉపసంహరణకు ఇలాంటి వాదన అవరోధంగా వుండనివ్వలేదు.

కాని పంజాబులో 107/151 సెక్షన్‌ల కింద పెట్టబడిన కేసులుసైతం ఉపసంహరింపబడలేదు. మంత్రివర్గం దృఢ వైఖరి తీసుకోకుండ, నిరంకుశులైన ఉన్నతాధికారులది పైచేయిగా వుండేందుకు వీలుకలిగిస్తోందనీ మంత్రివర్గంపై అభిమానం కల వారంతా ఆందోళన చెందుతున్నారు.

అధికారులు తమ పాత పద్ధతులను మార్చుకోలేదని తెలియజేసే వృత్తాంతాలు తెలియవచ్చాయి.

కొందరు కార్మికులను యజమానులు పనినుండి తొలగించినందుకు నిరసన తెలియజేయడానికై ఈ వారం మలోత్ మండిలో పారిశ్రామిక కార్మికులు ఏర్పాటు చేసిన బహిరంగసభపై, యజమానుల ఏజెంట్లు పోలీసుల సహాయంతో దాడిచేసి భగ్నంచేశారు.

అమృతసర్‌లో కొంతమంది ఉద్యోగులపై కొందరు దాడిచేసిన విషయమై బ్యాంకు ఉద్యోగులకు, సెంట్రల్‌బ్యాంకు మేనేజయకుపదవ్యజరుగుతున్నసంప్రతింపులలో పోలీసు అధికారులు జోక్యం కలిగించుకొని, నలుగురు బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యనిర్వాహకులను తప్పుడు ఆరోపణలపై అరెస్టుచేశారు.

కార్మికులకు, యజమానులకు మధ్యవచ్చే పారిశ్రామిక వివాదాలలో పోలీసులుబలప్రయోగానికి పూనుకోబోరని పంజాబు కార్మికశాఖ మంత్రి శ్రీ ప్యారీరామ్ మార్చి 24 న చేసిన ప్రకటనకు ట్రేడ్‌యూనియన్ వర్గాలు సంతోషిస్తున్నాయి. యజమానుల ప్రోత్సాహంపై ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలను అణచడానికి ఆచరణలో కూడ పోలీసులు అనుమతింపబడరని కార్మిక సంఘాలు ఆశిస్తున్నాయి

అదే విధంగా, గోదుమపంట, పంచదార డిపోల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందని ప్రజలు ఆశిస్తున్నారు. రాజకీయదృష్ట్యా తమవారికి ఈ డిపోలను కేటాయించేపద్ధతి ఇంతవరకు అమలు జరుగుతున్నందువల్ల అనేక అక్రమాలు జరుగుతున్నవి. ప్రజలూ, చిన్నదుకాణాదారులూ నష్టపడుతున్నారు. డిపోవార్లనే ఒక కొత్తవర్గం సృష్టి అయి, బ్లాక్‌మార్కెట్ మొదలగు అనర్థాలు యదేచ్ఛగా సాగిపోతున్నాయి. ఈ పద్ధతిని మార్చడానికి ఇంతవరకు ఎట్టిచర్యా గైకొనబడలేదు.

అనేకమంది చేసిన నిర్దిష్ట ప్రతిపాదనలను అధికారులు ఇంకా పరిశీలించనేలేదు. అనేక జిల్లాలలో ఆహార సివిల్‌సప్లయిస్‌శాఖ అధికారులదే ఇష్టారాజ్యమయింది. పరితంగా పిరోజ్‌పూర్‌లోని జలాలాబాద్ మొదలగు ప్రాంతాలలో అనేక డిపోలను మార్చినుండి గోదుమపిండి కోటాలు ఇవ్వడం జరగలేదు.

కొత్త మంత్రివర్గం ప్రజల శ్రేయస్సుకై పనిచేస్తుందని ప్రజలు గంపెడంత ఆశతో వున్నారు. ఈ ఆశలు అడియాసలు కాకుండా పుండాలంటే, ఒక పక్కని కనీస కార్యక్రమం వుంటే చాలదు. అదేసమయంలో, మంత్రి వర్గానికి ప్రజల సంపూర్ణ సహకారం, మంత్రి వర్గంతో సహకరించడానికి ముందుకు వచ్చే అధికారుల తోడ్పాటు అవసరం.

తమ పాత పద్ధతులను మార్చుకోవడానికి నిరాకరిస్తూ, తద్వారా మంత్రివర్గం చేస్తున్న మంచిపనులకు, ఐక్య పజాసంఘటన కనీస కార్యక్రమం అమలుకు అవరోధాలను కల్పిస్తున్న నిరంకుశాధికారులతో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం అవసరం.

శ్రుతిమించిన 'గారు'

(III వ పేజీ తరువాయి)

'కుమారిలలితగారు' 'కుమారివైజయంతి'గారు "కుమారి జ్యోత్స్నగారు" వంటిప్రయోగాలు వున్న శాస్త్రీయమైన అందాన్ని కూడా తగ్గించివేస్తున్నాయి! "కుమారి లలిత" "కుమారి జ్యోత్స్న" "కుమారి వైజయంతి" వంటి ప్రయోగాలు మధురమై, మంజులమై. లలిత పైపుంటాయన్న సంగతి ఎందుకు గమనించరో తెలియదు! ఒకవేళ ఆయాపత్రికల పాఠక ముమ్మయ్యి ఏంప్తుదాటిన వారైనారేనివాహితలయితే, "శ్రీమతి జ్యోత్స్న" "శ్రీమతి వైజయంతి" "శ్రీమతి లలిత" "శ్రీమతి ఇందిర" అనటంలో పున్న లాలిత్యం, "గారు" ను తగిలించడంవల్ల వస్తున్నదేమో ఆలోచించితే తెలియకపోదు. పెద్దవారిని అయితే "శ్రీమతి హనుమాయమ్మగారు" "శ్రీమతి వెంకాయమ్మగారు" "శ్రీమతి సీతారామమ్మగారు" అన్నా ఇబ్బంది లేదు ఇలాంటి పేర్లు గలవారు నవయువతులయినా శబ్దసంబంధమయిన అసుఖాలువల్ల "సీతారామమ్మగారు" అన్నా అంత యిబ్బందితోచదు. కాని "కుమారి సీతగారు" "కుమారి సరళగారు" అంటే అసరళంగా, ఎంత ఇదిగా వుంటుందో ఎవ్వరూ చూడటంలేదు. లేదా బలమైన అసువాయితీవల్ల, గుర్తించినా ఎవ్వరూ పట్టువలేపన్నట్లున్నారు.

మరికొందరు "కవిగారు" "రచయితగారు" అంటూ అంతటితో ఆగక"రచయితగారైన శ్రీ.....గారు" అని రెండు గాట్లు చేస్తున్నారు. గౌరవభావంతోనే అనుకోండి - మరీ పూర్వీకులుకాని వారగు. నన్నయాదులను "నన్నయ్యగారు" "పోతనగారు" "తిమ్మరుసుగారు" అని పలుకుతున్నారు. ఇవంతా గౌరవం కొరకనేనే నని తెలుస్తున్నా ఘోరాన్యంగా మాత్రం వుండటంలేదు అనేదే ఇప్పటివర్చ. ఉదాహరణకు "కనకదుర్గాలయము" అనటంలోవున్న అందముంది. మాటవరుసకు. "కనకదుర్గగారి ఆలయం" అంటే ఏంబాగుంటుంది? "శివాలయం" అంటామేగాని "శివుడుగారి ఆలయం" అనము. అన్నాగాడు.

అయితే దేవతల విషయంలో "వారు" "వారలు" అంటున్నామనుకోండి. అది వేరే విషయం.

ఈ"అధిక వచనం"కొంపదీసి పౌరాణిక పురుషులపై లేకున్నదిగాని వుంటే "శ్రీరాముడు, లక్ష్మణుని తోడిచ్చి సీతను అడవికి పంపెను" వాక్యాన్ని "శ్రీరాముడుగారు, లక్ష్మణుడుగారిని తోడిచ్చి, సీతగారిని అడవికి పంపెను"గా తదవవలసిరాదా? అలా తదవటం, పలుకటం కేవలం అశాస్త్రీయం, అందహీనంకాదా?

"గారు" ప్రయోగం లేకుంటే తమను చిన్నబుచ్చినట్లు భావించుకొనే సందర్భం వున్నందువల్లనే "గారు" "విరి"గా మారిందనుకొంటాను. కాని తమ అందమయిన పేర్లు "గారు"తో పేరుకుపోవటం ఏంబాగో ఆలోచించవచ్చు. మగవాళ్ల విషయం ఏమయినా, సుకుమారమయిన, సుశ్రావ్యమయిన తమపేర్లకు "గారు" వదలితేఎంత అందమో అతివలు యోచిస్తే ఎంత అందం!

—వి. సి. ఆర్.

నేస్తం!

శ్రీ ముకురాల రామారెడ్డి

నిన్న - పోయింది
నేడు - పోతూంది
రేపు - వస్తోంది
నీకింకా రాలేదేం?

అంతర్జాతీయ తత్వంలా
ఎంతో ముచ్చటగా ఆకర్షించావ్
నిన్ను ప్రేమిస్తున్నానని తెలిసికూడా
నన్ను నమ్మక పోయావేం?

ఎండి ఎండి:
జీవనధారాపాతాలతో నిండినిండి
హైదూకుల వాతాహతికి పండిపండి,
ఆశలన్నీ అడుల్లా రాలిపోగా
నీడలు చాలని మోడుల చాటున
నిరుటినుండీ నిరీక్షిస్తున్నా
నీవు వచ్చిపోయేదారి యిదేనా?

కింకుకొల దండడిలో, కీచురాళ్ళ సందడిలో
కింపురుషుడిలా చిక్కిపోయాను
రానున్నది రక్తవసంతం
నేనూ నీవూ కలుసుకునే
దెప్పుడునేస్తం?

ఉగాదికి మా శుభాకాంక్షలు

మావద్ద Escorts - 37 (Air - Cooled)
Escorts - 27w (Water - Cooled) ట్రాక్టర్లు
వాటియొక్క వ్యవసాయపు పరికరములు
"రాజదూత్" మోటారు సైకిల్సు
లభించగలవని తెలుపుటకు సంతసించుచున్నాము.

డీలర్లు: పద్మా ఏజన్సీస్
మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం-2

వివాహమునకు - ముందు వెనుక

ఎటువంటి కారణముచేతనైనా మీరు బలహీనత పొంది వుంటే నిగ్గుపడవద్దు. నేడే డా॥ చౌదరిగారిని సంప్రదించి పోయినశక్తిని పునరుద్ధరించండి. పురుషత్వం తక్కువ. ఇంద్రియ బలహీనత. ఇంద్రియ స్కలితం, శీఘ్ర స్కలితం, మూత్రంలో ఇంద్రియంపోవుట. జ్ఞాపకశక్తి తక్కువ, మలబద్ధకం, ఆకలి లేకపోవుట బాల్యప్రాయములో వృద్ధత్వం పొందుట. నరముల బలహీనతకు ఔషధము చేతనూ, ఎలక్ట్రిక్ చేతను త్వరగా బాగుచేయబడును. చికిత్స 100% గ్యారంటీ. ఆదివారము కూడా తెరచి వుంచబడును.

చౌదరి డిస్పెన్సరీ, ఆంధ్రప్రభ ఆఫీసు ప్రక్కన, గాంధీనగరం, విజయవాడ-3

హెచ్. యస్. మిర్రర్ ఇండస్ట్రీస్

పోస్టుబాక్సు నెం. 348

బందరురోడ్డు — విజయవాడ - 2

డైరెక్టు యింపోర్టర్సు
మరియు తయారు చేయువారు
మరియు
గవర్నమెంటు సప్లయిదారులు

అన్ని రకములు
షీట్ అండ్ బిందో
గ్లాసులు రంగులలో
మరియు
మోటారు బ్రిస్టెక్సు
గాజులు వగైరా స్టాకిస్టులు

కళాయి వేయుట మా ప్రత్యేకత

సేల్సు డిపో: గులాబ్‌చంద్ వీధి, విజయవాడ - 1.
ఫోన్ నెం. 2070

ఉగాది శుభాకాంక్షలు

సరస్వతి ఇన్‌డస్ట్రీస్

ఆటోమోబైల్ క్లచ్ రీబిల్డర్సు

ఫోను: 1259 ఎ. ఏ

గోపాలరెడ్డిరోడ్ :: విజయవాడ-2



క్లచ్ స్ప్రింగర్లు

క్లచ్ డిస్కులు

ఆధునిక యంత్రములపై రీకండిషనింగ్ చేయుచున్నాం.

★

అన్ని రకముల క్లచ్ ఫేసింగులు లభించును.



కథానిక

రెండశ్రువులు!

"ఓరన్నయ్యా! మంగియింటో ఉందంటరా!" మావూరమ్మ పరిగెత్తుకువచ్చి అడిగింది వ్రశ్న మునియ్యని.

పత్తు వదలిన మునియ్య కళ్ళు నలుపుకొని "ఏం జరిగింది? ఏదీ... లేదే...!" అన్నాడు.

"ఇంకేము దిరో-సికాంపమునిగిందిరో!" అంటూశోకం లంకించుకుంది మా వూరమ్మ.

"ఏం జరిగిందేమిటి? అసలు సంగతి చెప్పవే" అర్థంకాక అడిగాడు మునియ్య.

"ఇంకేముందిరో-మంగిరేవుపోపడ్డిరో" అంది ఈ మాటవిన్న మునియ్య గడుక్కుమన్నాడు, "రేవులో పట్టం ఏందే...చూశావానువ్" ఆతురతగా అడిగాడు.

"నేను నూడపడురో - బిందె రేవొద్దు నుందిరో" అంటూ రాగం తీసింది.

మునియ్యబావుదుమని యేడ్చాడు. ఈ గోలవిన్న చుట్టుపక్కల జనం పోగయ్యారు. మావూరమ్మ నెత్తినోరుకొట్టు కొంటూ "ఎంగేసేదిరో-ఎంగేసేదిరో!" అంటూ ఏడ్చింది.

"ఏం చేస్తుందే? దాన్నొక మానాన బతకనిస్తేగా వీడు. ఇంటికి పైసా యియ్యకపోగా దాన్ని గోకేవాడు, తాగుడికి సిగ్గుండ ముండకాబట్టి సల్లగా యెళ్లింది." అన్నాడు రాజయ్య అంతమందిలోను.

మునియ్యగుండె పగిలినంత పనయ్యింది, తనముంగి ఇకలేదు. పరలోకంపోయింది, తాను పట్టుగా త్రాగివస్తే క్రింద పడతాడనే భయంతో మంచం మీద పరుండబెట్టే మంగి - రెక్కలు ముక్కలుచేసుకొని సంపాదించుకున్న కారం మెతుకులు గిన్నెలో కలిపి తానులేపలేని స్థితిలో ఉన్నపుడు నోటికందించే మంగి - తాను నానా బిడంగా మాటలన్నా ఇప్పటివరకూ భరించిన మంగి కొట్టినా ఓర్చుకున్న మంగి - ఇక లేదు.

"ఎందుకు సచ్చింది?" మత్తునుండి తేరుకున్న మునియ్య మారెరిగానే ఏదో మైకంలో యిప్పటివరకూ పడివున్న శక్తి ప్రశ్నించింది.

మునియ్య సమాధానం యివ్వలేదు.

నీవల్లే ఎదవనాయాలా! అదేన 'ధానం యిచ్చింది, మునియ్య స్థంభించాడు.

ఔనుమరి...! తాను త్రాగుడు మానితే, సంపాదించింది చేతిలో పెడితే జీవితం సానీగా నాగేది. మంగిని తాను సుఖపెట్టిందెప్పుడు?

మునియ్యకు ముచ్చెమటలు పట్టాయి!

రాత్రి పడితే దాంపత్య జీవితాలు ఆనందపుటంచులు చేరేవి. కాని మంగి జీవితం విచారసాగరం మధ్యకు చేరేది. మునియ్య మత్తుగా త్రాగి మైకంలో తననేమేమో చేసేవాడు. అదంతా అసహ్యమనిపించేది మంగికి. అయినా విధిగా భార్య అనిపించుకొనేది. కాని భరించలేక పోయింది. కాని పనికి కాలు ఊర్చింది! మునియ్యకంతా చీకటే మిగిలింది!

పెరుగున్నపుడు చీకటి ఆవరించిన కన్ను ఏమని చేయగలీయవు. చీకట్లో తప్పు తెలిసిన కళ్ళు చేయించేదీ లేదు. మునియ్యకు మంగి విలువ అసలు తనిపోయిందనుకున్న తర్వాత తెలిసింది. తప్పేదు కార్చాడు!

ఆ దినం సోములు -

"ఓరన్నయ్యా! మీ కంజి అన్నాయం చేసిందిరో!" అంటూ ఒక్కసారి మునిని చూసిన మావూరమ్మ పెద్దగా శోకంతీసింది. తన అంజి శవంమీద గుడ్డకప్పి వుంది.

కాస్సేపున్నాక మావూరమ్మ చెప్పింది. రాత్రంతా అంజికి గాజులమోత వినపడితే చుట్ట దమ్ములాగుకూ గడిపేయ్య.

"నా కెందుకులే మావా!" తలదించుకున్నాడు ముని. "అదేందిరా! ఏం వయసో యిందని! మనలాళ్ళు ముందు కొత్త వుంటే, కుర్రోడేని కళ్ళు తేలేత్తినే! అట్టాంటిది మళ్ళీ మళ్ళీ దొరకదు. అదీగాక ఆడికిమాటిచ్చా. ఎల్లుండి చూసొద్దాంపా" అన్నాడు.

మామూలు ప్రకారం మధ్యాహ్నం కాలక్షేపానికి దేశిమ్మగుడిఆవరణలోవి గన్నేరుచెట్ల క్రిందకు బయలుదేరుతూ - అక్కడ నలుగురు పెద్దలూచేరి కబుర్లు చెప్పుకోవం ఆ వూరి కొక పరిపాటి.

* * *

మంగిస్థానంలో 'అంజి'ని నిలుపుకోనీ మునియ్యమావా! పెసర లంకలో యిల్లు పాడైపోద్ది. అక్కడికి పోతాం"అన్నాడు.

గరటయ్య గతుక్కు మన్నాడు.

"ఎందుకురా అక్కడికి మళ్ళీ"అన్నాడు.

"ఎక్కడున్నా యిదిపరకటే ముని నికాదు లేబావా!" అన్నాడు ముని.

"సరే ఒకటిమాత్రం మనసులో పెట్టుకో ఎల్లకాలమూ మనిసెనకాల మనిసుండలేడు. దేవుడొక్కడే అందరినీ నడుపుతాడు. అట్టాగని మనసని మనం చేసుకోకుండా ఉండకూడదు. పనిచేసేవాళ్ళకే ఆయన సాయం ఉంటది. అంజి నిండైన పిల్ల ఎనకటి యాసాలు మరలా ఎయ్యబాకు!" అన్నాడు గరటయ్య. జీవితంలో కాలి వడపోసిన పటం ఆయన.

ముని అన్నీ విన్నాడు!

* * *

పెసరలంకలో మునియ్య ఇల్లు కొంచం పెద్దదే. ఇంటి తలుపులు తెరవగానే అంజి ఒళ్ళు యుళ్ళుపుంది.

"మంగి ఈ యింట్లోనుండే అర్ధరాత్రి రేవుకి పోయింది" అనుకుంది.

మూలానికి ప్రేలాడే ఉట్టిగాలికి ఊగింది. ఓమూల దీకట్లో పిల్లికళ్ళు మెరుస్తూ కనిపించాయి. అంజిభయంతో గభాలున మునియ్యను నాటేసుకుంది. పిల్లికళ్ళు సారిగా గోడమీదగా దూకి పారిపోయింది.

"అదిపిల్లే-ఎందుకంత భయం" అన్నాడు ముని.

అయినా అంజి తనతలను గట్టిగా మునిగుండెల్లో దాచుకుంది. ముని అంజివీపుమీద రెండు దెబ్బలు భయం తీరటానికై మెల్లగా వేసి,

'పిచ్చిదానా' అంటూ గట్టిగా అంజిని హృదయానికేసి అదుముకున్నాడు.

అది మొదలుకొని అంజికి ఆ యిల్లంటే భయం భయంగా ఉంది. ఏ పక్షి కూసినా - వ్రక్కనున్న ఎలుక శబ్దం చేసినా అంజికి వళ్లు జలదరించేది.

మునియ్యలోని మార్పునిచూసి అంజా మురుపడ్డాడు. అతని వ్రతుకు బాటను ఆ విధంగా మలిచిన అతని మామయ్యను అంజా మెచ్చుకున్నాడు.

మునియ్య గొడ్డ బేరం మొదలుపెట్టాడు. ఎవరైనా వస్తే వారికి యక్కడ మంచి వళుపుంది - అక్కడ మంచిదుంది అని చెప్పడంలో అతను క్రమేణా పాయిదా పనిపిగా మారాడు.

ఇప్పుడు మునియ్య దూరదూర గ్రామాలకు వెళ్ళి ఒక్కొక్కప్పుడు రాత్రి యింటికి రావటమే మానేస్తున్నాడు. అంజిభయం ఆరాత్రి పెనుభూతమై కూర్చునేది, వంకుకుంటే ముచ్చెమటలు పట్టేవి. నిద్ర పట్టేదికాదు.

తన స్థితి మావూరమ్మకు చెప్పింది. మావూరమ్మకు ఒక విధమైన అనుమానం వేసింది.

ఒకవేళ గాలి చేష్టలు కాదుగందా" అని.

అంజి ఈ మాటలు వినేసరికి గుండె దడదడలాడింది. పై విధమైన అనుమానం తనకు లేనా కోపించేదేగాని అంతగా బాధించలేదు. నిజంగా మంగే దెయ్యమై తనను ఆవరించి వుంటుంది, లేకుంటే ఈ విధంగా ముచ్చెమటలు ఎందుకు పోస్తాయి? నిద్రెందుకు పట్టదు?

పై విధమైన ఆలోచనలతో అంజి తల తిరిగిపోయింది.

మా వూరమ్మ భయపడవద్దని చెప్పి వెళ్ళింది.

అంజి రానురాను క్షీణించటం మొదలు పెట్టింది. తిన్న తిండి జీర్ణానికి రావటంలేదు. ఆకలి క్షీణించటం మొదలు పెట్టింది. ఎవరి నడిగినా మావూరమ్మ అన్నట్లే "గాలిచేష్ట" లన్నారు.

మునియ్య భయపడ్డాడు, మంగిదెయ్యమై తన నీ విధంగా సాధిస్తున్న దన్నమాట.

ఔనుమరి... మంగి ఈ విధంగా చెయ్యటంలో తప్పులేదని అనుకున్నాడు. మంగి బ్రతికి ఉండగా దాన్ని సుఖంగా బ్రతకనీయలేదు. ఇప్పుడు దాని స్థానంలో మరొకరిని పూవుల్లో పెట్టి పూజిస్తున్నాడు. అపుడుమంగికి మాత్రం కోపం రాదూ! అనువింటాలనుకున్నాడు ముని.

అంజి అపుడపుడు తెలివి తప్పటం. కేకలు వేయటం, పిచ్చిపిచ్చిగా అరవటం మొదలు పెట్టింది. మునియ్య భూతవైద్యుణ్ణి కూడా తీసుకు వచ్చారు. అతను చేసేది చేసినా లాభంలేక పోయింది.

ఈ యింటికి అడుగు పెట్టేముందు.

నిండు కుండలా ఉన్న అంజి మినమిన లాడుతూ యవ్వనపు మెదుపులు తీరిన అంజి ఇపుడు అస్థిపంజరంలా అయ్యింది. కళ్ళు లోతుకు పోయాయి.

గరటయ్య తన తండ్రి వెంకయ్యవచ్చి తమఇళ్ళకు రమ్మన్నా అంజికదలలేదు. గాలి మనిషి ఎక్కడకూ కదలకూడదని, పసిపిల్లలున్న యిళ్ళకు అసలు పోరాదని అభిప్రాయపడింది.

ఆ దినం ముని ఏటవతల కోడూరులో పనిముగించుకొని వస్తున్నాడు. తాను నడిచే రోడ్డు కిరువైపులా చెరుకుతోటలున్నవి. ఒక చెరుకు తెచ్చుకొందామనే ఉద్దేశ్యంతో ఒక చేనుకేసి నడిచాడు.

ఆ చెరుకుతోటలో పనిచేస్తూ ముని కి తన 'మంగి' కనిపించింది! వ్రక్కనే సోములు కనిపించాడు!!

మునియ్య వాళ్ళనుచూసి శిలాప్రతిమలు నిలబడ్డాడు, మునిచూస్తూవారిరువురూ అలాగే నిలబడ్డారు.

ఎంత మోసం! అతని అమాయకత అతని పీకమీద తరిచింది!

గిరుక్కునవెనుతిరుగాడుముని. ఈదృశ్యం చూసిన వ్రక్కవాళ్ళకేమీ అర్థంకాలేదు.

మంగి-సోములు తనను మోసం చేశారనే అపేదనకంటే ఈ రహస్యం తన అంజికి చెపితే బాగుపడుతుంది. దెయ్యాలనే వి ఉన్నాయో లేవో అక్షణంలో అర్థంకాలేదుమునికి

ఇంటికి సరుగెత్తుకు వచ్చాడు. తనలుంటి ముందు జనం గుమిగూడారు. మునిగుండె ఒక్కసారి జల్లుమన్నింది. మునివంక అంతా విచారంగా చూశారు.

"ఓరన్నయ్యా! నీ కంజి అన్నాయం చేసిందిరో!" అంటూ ఒక్కసారి మునిని చూసిన మావూరమ్మ పెద్దగా శోకంతీసింది. తన అంజి శవంమీద గుడ్డకప్పి వుంది.

కాస్సేపున్నాక మావూరమ్మ చెప్పింది. రాత్రంతా అంజికి గాజులమోత వినపడితే

(మిగతా VI వ పేజీలో)

"వేపపూల తేనె సొరులు
వెలది పరచిన సవ్వులు"

మారేమండ శ్రీనివాసరావు

శ్రీ బొల్లిముంత నాగేశ్వరరావు

టుంది. విన్న ప్రతివాడు మంగి మరణానికి సానుభూతి తెలిపాడు.

"చావ కేం చేస్తుందే? దాన్నొక మానాన బతకనిస్తేగా వీడు. ఇంటికి పైసా యియ్యకపోగా దాన్ని గోకేవాడు, తాగుడికి సిగ్గుండ ముండకాబట్టి సల్లగా యెళ్లింది." అన్నాడు రాజయ్య అంతమందిలోను.

మునియ్యగుండె పగిలినంత పనయ్యింది, తనముంగి ఇకలేదు. పరలోకంపోయింది, తాను పట్టుగా త్రాగివస్తే క్రింద పడతాడనే భయంతో మంచం మీద పరుండబెట్టే మంగి - రెక్కలు ముక్కలుచేసుకొని సంపాదించుకున్న కారం మెతుకులు గిన్నెలో కలిపి తానులేపలేని స్థితిలో ఉన్నపుడు నోటికందించే మంగి - తాను నానా బిడంగా మాటలన్నా ఇప్పటివరకూ భరించిన మంగి కొట్టినా ఓర్చుకున్న మంగి - ఇక లేదు.

"ఎందుకు సచ్చింది?" మత్తునుండి తేరుకున్న మునియ్య మారెరిగానే ఏదో మైకంలో యిప్పటివరకూ పడివున్న శక్తి ప్రశ్నించింది.

మునియ్య సమాధానం యివ్వలేదు.

నీవల్లే ఎదవనాయాలా! అదేన 'ధానం యిచ్చింది, మునియ్య స్థంభించాడు.

ఔనుమరి...! తాను త్రాగుడు మానితే, సంపాదించింది చేతిలో పె

సినిమా

తండ్రి పిడించిన చాదస్తపు ఆంక్షలవల్ల పరింత కాంక్ష పెరిగి, తన గృహలక్ష్మి లక్ష్మి (భానుమతి)ని తత్తరపరుస్తున్న చిట్టిబాబు (నాగేశ్వరరావు)

గృహలక్ష్మి

హాస్యం దూష్యం కానిరీతిలో వుంటే అది ప్రజలందరిలోను దరహాసమే కలిగిస్తుంది. హాస్యం కలగాలంటే అశ్లీలశబ్దాల ఉపయోగమూ, ఏదూషకి విదూషకుల తక్కువస్థాయి శృంగార సంభాషణలూ, కోతిచేష్టలు పుండాలని సాధారణంగా ఒక అభిప్రాయం వుంది. మామూలు ప్రజలను ద్వేషించిన మాటలు కావచ్చు యివి. కాని ఉత్తమమయిన హాస్యం ఉత్పత్తి కావటానికి పైసాధనాలు సర్వదా అవసరాలనుకోనీ, అవి అధమ సాధనాలనీ మరొక అభిప్రాయముంది. కథలోనే హాస్యోత్పత్తికి సహజకారణం వుంటే అవే స్వయం సంపూర్ణమయి, హాస్యాన్ని ఉత్పత్తి చేస్తాయని 'గృహలక్ష్మి' ద్వారా వివరించే ప్రయత్నం జరిగింది. భరణీవారు లోగడ 'వక్రపాణి' ద్వారా

నిర్మాణం : భరణీ పిక్చర్సు
దర్శకుడు-నిర్మాత : రామకృష్ణ
రచన : డి.వి. నరసరాజు
పాటలు : నముద్రాల, దాశరథి, నారాయణరెడ్డి. శ్రీశ్రీ. ఆరుద్ర, కొనరాజు
సంగీతం : రాజేశ్వరరావు
ఛాయ : పి. నాగేశ్వరరావు
కళ : రాజేంద్రకుమార్
కూర్పు : బి. హరినారాయణ
విడుదల : నవయుగ
నేపథ్యగానం : మంటపాల, భానుమతి, బాల మురళీకృష్ణ, మాధవపెద్ది, పి. నాగేశ్వరరావు.
నటీనటులు : భానుమతి, నాగేశ్వరరావు, రంగారావు, పద్మనాభం, రమణారెడ్డి, సూర్యకాంతం, రామలింగయ్య, రాజబాబు, రాధాకుమారి, ఉదయలక్ష్మి, సత్యవతి, లక్ష్మీకాంతమ్మ.

ఇలాంటి ప్రయత్నాలు చేసిమున్నవారే నను కోండి. కాని గృహలక్ష్మిలో హాస్యోత్పత్తికి తీసుకొన్న సన్నివేశం ఉత్పత్తి అయ్యే కారణం కథలో అంతర్భూతం అయి వుండినప్పటికీ ముఖ్య పాత్రలయిన చిట్టబ్బాయి, లక్ష్మి, భగవంతం, ఆయన భార్య, వాలి పాత్రలను నటించిన నాగేశ్వరరావు, భానుమతి రంగారావు, సూర్యకాంతం, పద్మనాభంలు తమ ప్రతి కదలికలోనూ, ప్రతి పాదకంలోనూ హాస్యాన్ని తొణికించివగల్గారు. నరసరాజుగారి సంభాషణలు ఈ హాస్యోత్పత్తికి మంచి పదునిచ్చాయి.

నాయకీ నాయకులుగా భానుమతీ నాగేశ్వరరావులు మంచి చలాకీగావున్నారు. భానుమతి పాడిన పాటలు శ్రవణానందకరమని వేరే చెప్పవలసివుండదు. ప్రత్యేకంగా కథ ప్రారంభంలోనే ఆమె రంగనాథుని పెళ్ళిచేసుకోనని చెప్పిన ఘట్టాలు. "మేలుకోవయ్యా" అనే పాట అనందంగా వున్నాయి.

పాటలు అన్నీ బాగున్నాయి. అయితే చిట్టబ్బాయిచేత పాడించిన "వినవే ఓప్రియురాల" పాటలో నారాయణరెడ్డి వసందైన హాస్యం కురిపించారు. భార్య చేయవలసిన నిదుల పట్టికను యిలాదదివించారాపాటలో—

తండ్రి నిర్మించిన చిత్రాలలో హీరోగా నటించిన చిట్టబ్బాయి ఒక మోడు మూల హోటల్లో బసచేశాడు. ఇలా హోటల్లో విడిదిచేయడం లక్ష్మికి నరవకపోయినా భర్తను కాదనలేదు.

హోటల్లో వుంటున్నవారు ఈకొత్త జంటను అనుమానించి, లేవదీసుకొచ్చిన వారేమో అంటూ ఆరోపణలు చేస్తారు. అక్కడ ఇంటికి వెళ్ళినవాలి, లంకాదహనం నాటకంలో హనుమంతుని వేషం వేసి కాలు విరగ్గొట్టుకొని మంచం పట్టాడు. ఇక్కడ కంగారులో చేతిలోవున్న డబ్బును పోగొట్టుకొని చిట్టబ్బాయి చిక్కుల్లో పడ్డాడు. హోటల్ వాళ్ళ బాకీ వడలేక, పోదామంటే బిల్లు చెల్లింపటానికి డబ్బు లేదు.

చివరకు అంతా సుఖాంతం అయింది నన చాదస్తపు కట్టుబాట్ల దుష్పరిణామాన్ని భగవంతం గ్రహిస్తాడు.

* * *

ప్రతిపాత్ర ఎంతో కొంత హాస్యపాత్రే. కాని ఎక్కడా ఏ అశ్లీలమూ దొర్లలేదు. హాస్యం ఉత్పత్తిఅయ్యే కారణం కథలో అంతర్భూతం అయి వుండినప్పటికీ ముఖ్య పాత్రలయిన చిట్టబ్బాయి, లక్ష్మి, భగవంతం, ఆయన భార్య, వాలి పాత్రలను నటించిన నాగేశ్వరరావు, భానుమతి రంగారావు, సూర్యకాంతం, పద్మనాభంలు తమ ప్రతి కదలికలోనూ, ప్రతి పాదకంలోనూ హాస్యాన్ని తొణికించివగల్గారు. నరసరాజుగారి సంభాషణలు ఈ హాస్యోత్పత్తికి మంచి పదునిచ్చాయి.

నాయకీ నాయకులుగా భానుమతీ నాగేశ్వరరావులు మంచి చలాకీగావున్నారు. భానుమతి పాడిన పాటలు శ్రవణానందకరమని వేరే చెప్పవలసివుండదు. ప్రత్యేకంగా కథ ప్రారంభంలోనే ఆమె రంగనాథుని పెళ్ళిచేసుకోనని చెప్పిన ఘట్టాలు. "మేలుకోవయ్యా" అనే పాట అనందంగా వున్నాయి.

పాటలు అన్నీ బాగున్నాయి. అయితే చిట్టబ్బాయిచేత పాడించిన "వినవే ఓప్రియురాల" పాటలో నారాయణరెడ్డి వసందైన హాస్యం కురిపించారు. భార్య చేయవలసిన నిదుల పట్టికను యిలాదదివించారాపాటలో—

"తెల్లవారగనే లేవాలి, నన్ను
మెల్లగ నిద్దుర లేపాలి
లేతనవ్వులే రువ్వాలి నా
చేతికి కాఫీ యివ్వాలి
రెండుమూడులు దాటకముందే
నిండైన నిందులు చేయాలి
ఇహ సాయంత్రం
నీటుగ ముస్తాబు కావాలి వ
న్నీటి జల్లులా రావాలి
మల్లెలపానుపు వేయాలి, చల్ల
చల్లగ గంధం పూయాలి, అత్త
మామ సేవలే కాస్తమాని
ఈ చందమామ సేవలే చేయాలి"

ఇందుకు లక్ష్మి సమాధానం ఏమిటంటే...
"అబ్బా! పెద్దలిస్టు! కష్టమండీ!"

ఆ తర్వాత పూర్వ పతివ్రతామణుల సేవాగాథలు గురించి చిట్టబ్బాయి ఉదహరిస్తాడను కోండి.

ఇలా హాస్యాన్ని, విరహవేదనా దగ్ధమౌతున్న దంపతుల్లో అందంగా, చందంగా, పొదిగించారు.

అయితేవాటినిఅశ్లీలవంతంగా చెప్పిందకూడదు. సత్యంగా, నిరభ్యంతరంగా, లోకామోదకరంగా వుండాలి. కథకుడూ, దర్శకుడూ చేసింది అదే.

దాన్నితక్కగా ప్రతిబింబించారు నటులు.

— యశోధర

చదరంగం

జీవితం ఒక చదరంగం లాంటిది. ఆస్తి కోసం దురాశతో కలలోలు తెచ్చి, కలతలు చేసి ఎత్తులు వేస్తే. ఆ ఎత్తులుచూసి. వాటికి పై ఎత్తులువేసి. బుద్ధిగలిగి, అందర్నీ ఒక దారికి తీసుకొచ్చిన పరిమేళం (రంగారావు) మానవత్వంతో, ఔన్నత్యంతో, సహనశీలంతో అందరి హృదయాలనూ ఆకర్షితం చేసిన పరమేళం పెంపుడు కుమార్తె సీతా (జమున) యీ జీవన "చదరంగం"లో ముఖ్య పాత్రధారులు. యస్. వి. రంగారావు అపూర్వసృష్టియన యీ భూమికలో కనిపించడమేగాక యీ చిత్రానికి తొలివారిగా దర్శకత్వం వహిస్తున్నారు. ఆయనకు గల రెండు దశాబ్దాల చలన చిత్ర జీవితానుభవం దర్శకుడిగా శ్రీ రంగారావు ప్రతిక్షణలోని ప్రతి ఫ్రేమునూ కనిపిస్తుంటమున్నారు

నిర్మాణం పూర్తికావస్తున్న యీచిత్రంలో రంగారావు, జమునలతోపాటు హరనాథ్, అంజలి, ఘటికాళ, రమణారెడ్డి, సూర్యకాంతం, నాగభూషణం. రమాప్రభ రామకృష్ణ, ఘటికాళ రావు, మీనాకుమారి, అన్నపూర్ణ, ఉదయలక్ష్మి, తిలకం మున్నగువారు నటిస్తున్నారు. కథసంభాషణలను శ్రీడి.వి.నరసరాజుగారు రాశారు. విలాస, గంభీర గీతాలను డి.వి. రాజు స్వరకల్పన చేశారు. ఏ. కె. శేఖర్ కళాదర్శకత్వమూ, చంద్రశేఖర్ ఛాయాగ్రహణమూ, నిర్వహిస్తున్న యీ చిత్రానికి దర్శకుడిగా శ్రీ రంగారావు ప్రతిక్షణ కనిపిస్తుంటమున్నారు పూర్ణా పిక్చర్స్ వారు "మే" లో విశాలాంధ్ర అంతటా విడుదల చేస్తారు.

'భువనసుందరి కథ'లో రామారావు, కృష్ణకుమారి

"భువనసుందరి కథ"

శ్రీదేవి ప్రొడక్షన్సువారి ఈ రెండవ జానపదం "భువనసుందరి కథ"లో దర్శకులు శ్రీ సి. పుల్లయ్యగారు. "పరమానందయ్య శిష్యుల కథ"లో కంటే, మా మూడు ప్రజలను దృష్టిలో వుంచుకొని, హాస్యాన్ని పెంచివేశారు. కథానాయకుని వీర, శౌర్య, సాహసాదులనుకూడా కొంతవరకు తగ్గించి, ఆ పాత్రలో హాస్యాన్నే ఎక్కువగా యిమిడ్చారు.

* * *

కాంచనపుర రాజ్య యువరాణి భువనసుందరి (కృష్ణకుమారి)ని. ఆరాజ్య రాజగురువు పుత్రుడు దేవదత్తుడు (సత్యనారాయణ) బలాత్కరించాడు రాజగురుత్వంతోపాటు, ధర్మాధికారిత్వం కూడకలిగిన రాజగురువు (ధూళిపాళ) తన కొడుకును శిక్షపరిచకుండా పైకి తీసివేసి, రహస్యంగా శిక్షను తప్పించాడు. రాజ్యాన్ని, రాజపుత్రికను చేజిక్కించుకోవాలని కుట్రలు ప్రారంభించాడు.

తన తండ్రి సంపాదించిన మాయవలకిలో (కృష్ణకుమారి) తో పరిచయంపొంది, ఆమె ప్రేమకు పాత్రమయ్యాడు

అంతఃపురద్రోహానికై శిక్షవిధింపబడిన, దాస్యుండి తప్పించుకొని మాయవల్లకిద్వారా చంద్రసేనుడు భువనసుందరితో తన రాజ్యం చేరుతాడు.

కాని భువనసుందరి దేవదత్తునిచే దొంగిలింపబడింది. అతనినుండి ఆమెను విడిపించేందుకు ప్రయత్నిస్తూన్న చంద్రసేనుడు ఒక యక్షకన్యద్వారా వరకాయ ప్రవేశవిద్యను పొందాడు. కాని తాను నమ్మిన చాకలి తిప్పని (ఉదయకుమార్) మూలంగా చంద్రసేనుడు మోసపోతాడు. చంద్రసేనుని శరీరంలో ప్రవేశించిన తిప్పడు భువనసుందరీ వ్యామోహంలో పడ్డాడు. చివరకు ఉపాయంద్వారా అటు తిప్పడినీ, విచిత్రపురరాజ్య యువరాజు చంద్రసేనుడు (రామారావు) ఆకాశంలో విహరిస్తూ తన చిత్తరువును చిత్రిస్తూన్న భువనసుందరి

నిర్మాణం: శ్రీదేవి ప్రొడక్షన్సు
నిర్మాత : తోట సుబ్బారావు
దర్శకత్వం : సి. పుల్లయ్య
కథ : జి. వి. జి.
కథనం, సంభాషణలు : బి. ఎల్.ఎన్. ఆచార్య
సంగీతం : మంటపాల
పాటలు : నాగాయుణరెడ్డి, దాశరథి, శ్రీశ్రీ, కొనరాజు.
కూర్పు : గోపాలరావు
కళ : వాలి
ఛాయ : సి. నాగేశ్వరరావు
నృత్యం : చోప్రా, హీరాలాల్-రాజు-జయరాం
విడుదల : పూర్ణా
నేపథ్యగానం : సుశీల, లీల, మంటపాల, ఎల్.ఆర్. ఈశ్వరి, రమణ, రాఘవులు
నటీనటులు : ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, కుమారి జయశ్రీ, ముక్కామల, మిక్కిలినేని, ధూళిపాళ, సత్యనారాయణ, ఉదయకుమార్, రామలింగయ్య, వాణిశ్రీ, మాజేటి సిస్టర్సు మొదలగువారు.

తన రాజ్యాన్ని, రాజపుత్రికను చేజిక్కించుకోవాలని కుట్రలు ప్రారంభించాడు.

తన తండ్రి సంపాదించిన మాయవలకిలో

"ప్రాణమిత్రులు"లో నాగేశ్వరరావు - సావిత్రి

అనిత

అనిత (సాధన) సుందరవనిత, నీరజ్ (మనోజ్ కుమార్) అనే సామాన్య యువకుణ్ణి ప్రేమించింది. తండ్రికి, అనిల్‌శర్మ అనే మరో సంపన్న యువకునికి, అనితనివ్వాలనే వుంది. ముహూర్తంకూడా నిర్ణయమౌతుంది.

కాని అనిత మాయమయింది!

అనితను ఒకఅడవి-కొండ-కాయల నృత్యబృందంలో నర్తకిగా వుండగా చూశానని ఒకరూ, విదేశాలకు వెళ్ళే ఒక స్టీమర్‌లో బాల్‌రూమ్ డాన్సర్‌గావుందేదని ఒకరూ నీరజ్‌కు చెప్పారు. సైనీటాల్‌లో విరాగిణిగా ఆమెను, స్వయంగా నీరజ్ చూశాడు. ఆమెకు

మార్చడానికి నీరజ్‌కు సాధ్యంకాలేదు!

నీరజ్‌తోపాటు, మనకు కూడా ఏమిటీ గజిబిజి అనిపిస్తాడు దర్శకుడు రాజ్‌ఖోస్లా.

చివరకు అంతా ప్రవచ్చన్నంగా వున్న 'ఫిలన్' అనిల్‌శర్మ తెరవెనుక వుంటూ అనితపైనా, ఆమెకోసం పైనీరజ్‌కుకూడా అభిప్రాయం కలిగి, చేయకూడని పన్నినపన్నాగంగా తెలుస్తుంది.

సైనీటాల్ పరిసర ప్రాంతంలో తీసిన బోట్‌డోర్ దృశ్యాలు ఆహ్లాదపరుస్తాయి మొత్తం ఛాయాగ్రహణమూ, రంగుల పాండిత్య గానుంది. అనితగా అంజాలనటి సాధన అందంగా ఫొటోగ్రాఫ్ అయింది. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ పాశ్చాత్య శైలి సంగీతం ఆ శైలికోరేవారికి నచ్చేతుంది

మనప్లేబాక్ తారలు

శ్రీ పి. బి. శ్రీనివాస్

మన చిత్రసీమయందలి ప్లేబాక్ గాయకులందరికీ శ్రీ పి. బి. శ్రీనివాస్‌కి ప్రత్యేక స్థానమున్నది. తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ, సింహళ, హిందీ చిత్రరంగాలలో నేపథ్యగాయకుడైన శ్రీ పి. బి. యస్, "తెలుగువాడే". శ్రీ శ్రీనివాస్ కాకినాడలో జన్మించాడు. చిన్నప్పటినుండి చిత్రాలపై ఆసక్తిమెండు. స్కూలుకి ఎగనామం పెట్టి వచ్చిన రోజునే సినిమాలు చూసి వాటిలోని పాటలను మరోసారి తానాలపించనిదే తృప్తి వుండేదికాదు.

మధుర గాయకి శ్రీమతి భానుమతి, గీత లక్ష్మి, యస్, వరలక్ష్మి గానం వింటూ

గంటలతరబడి కాలం గడిపేస్తుండేవారు. ఎలాగైతేనేం మిత్రా పట్టం పుచ్చుకొని "గ్రాడ్యుయేట్" అనిపించుకొన్న తరువాత, మద్రాసు 'లా' కాలేజీలో రెండు మద్రాసు లాగానే తమ ఆరోగ్యానికి పునాదులు వేయ ప్రారంభించి చిత్రసీమలో ప్రవేశం కొరకు ఎదురు చూస్తుండేవారు. ప్రముఖ వైణిక విద్వాంసులు శ్రీ ఈమని శంకరశాస్త్రి ద్వారా తొలిసారిగా జెమినీవారి "మిస్టర్ సంపత్" హిందీ చిత్రంలో గీతారాయ్, షంషాద్ బేగం మున్నగువారితో కలసి హాస్య యుగళగీతాల నాలాపించారు. తర్వాత శ్రీ ఆర్. నాగేంద్రరావు "జాతక ఫలం" (తెలుగు, తమిళ కన్నడ త్రిభాషా) చిత్రంలో (మిగతా 7 వ కాలంలో)

'భువనసుందరి కథ'లో యక్షకన్యగా కుమారి జయశ్రీ

ఇటు రాజగురుపుత్రుడినీ హతమార్చి భువనసుందరిని చంద్రసేనుడు చేపట్టుతాడు.

* * *

నాయకుడుగా రామారావు ఆ పాత్రనుయథాకారం బాగా నటించాడు. కాని హాస్యం కొరకని ఆయనతో 'ఆప్పడు' గా అంతసేపు నటింపజేయడం ప్రేక్షకులు ఎలా అర్థం చేసుకొంటారో చూడవలసివుంది.

రాజగురువుగా ధూళిపాళ అద్భుతంగా నటించాడు. తిప్పడుగా ఉదయకుమార్. అతని భార్య ఎల్లిగా వాణిశ్రీ హాస్యం అందించారు.

యక్షకన్య మోహినిగా నర్తించిన కుమారి జయశ్రీ నృత్యం నేత్రపర్వంగా వుంది. ఆమె నర్తించిన ఆపాట సాహిత్యం కంటే ఆమె నర్తనమే అందంగా సాగింది.

— యశోధర

నందనవారి "సాక్షి"

తొలిసారిగా తెలుగు చలనచిత్రసీమలో ఫుల్‌లెంత్ డాక్యుమెంటరీ చిత్రం తయారుచేసినమా నూతన యువ సంస్థ 'నందన ఫిలిం' వారికి దక్కింది. స్టూడియో పెట్టకుండా షూటింగ్ జరగని ఒకే ఒక తెలుగుచిత్రం యిది.

'దాపూ' పేరు చిత్రలేఖనకు ఒక కొత్త ఒరవడి పెట్టగలిగింది. "దాపూ బొమ్మలు" అని పేరుతెచ్చిపెట్టింది. ఆ దాపూ దర్శకత్వంలో - కళా దర్శకత్వంలో - ముప్పూడి వెంకటరమణ లేఖిని చిత్రించిన పాత్రలను సెల్వరాజ్ సిల్యులాయిడ్ పై ఎక్కించారిప్పుడు!

సామాజిక సత్యాలను ఆధారం చేసుకొని వ్రాసిన యీ చిత్ర కథ "సాక్షి" పేరుతో పరదాగా కోనసీమ ప్రాంతంలోని పురిటిండి గ్రామంలో కాలవ ఒడ్డున, గౌతమీ తీరాన, కొబ్బరి తోపులమధ్య, బల్లకట్టుమీద, లారీదాబుల్లో, 20 రోజులలో చిత్రీకరింపబడి పూర్తి చేయబడింది. వందమంది యీ యూనిట్‌లో వున్నారు.

కృష్ణ, విజయలలిత, విజయనిర్మల, డా॥ శరవామకృష్ణయ్య, జగ్గారావు, రాజబాబు రామన్నపంతులు, ఆనంద మోహన్, రోహిణి అల్లు వెంకటేశ్వరు, నీరికిరోకు కనకదుర్గ, ఆర్. రంగారావు, భూషణ్ - ముగ్గురుకొత్త నటులు ఇందులోవున్నారు.

ఈ చిత్రంలో పూర్తి సహజత్వాన్ని చూపడానికి యీ యువ బృందం కృషి చేసింది. సెట్స్ అనేవి ఎక్కడా వేసి కృత్రిమ వాతావరణం ఏర్పాటు చేయలేదు. ఈ నూతన సంస్థ ప్రప్రథమంగా ఇల్లాంటి పూర్తి ఔట్‌డోర్ చిత్రాన్ని 20 రోజుల వ్యవధిలో నిర్మించి కొత్త రికార్డు సృష్టించ గలిగింది. నవయుగద్వారా యీ చిత్రం త్వరలో ప్రదర్శింప బడుతుంది. దీనినిర్మాత సురేశ్ కుమార్ : పాటలు : ఆరుద్ర, దాశరథి : సంగీతం : మహదేవన్.

నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు అసోసియేషన్ సభలు

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు అసోసియేషన్ మహాసభలు నెల్లూరులో 1967 మే నెల 20-21 తేదీలలో జరుగుతాయని అసోసియేషన్ కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావుగారొక ప్రకటన చేశారు.

"రాజహంస"

ప్రఖ్యాతరచయిత్రి వాడు తమ తొలిప్రయత్నముగా "రాజహంస" అనే తెలుగు జానపద చిత్రమును త్వరలో నిర్మించనున్నారు. ఈచిత్రములో కాంతారావు, చిత్తూరునాగయ్య, కె. రాఘురామయ్య, సత్యనారాయణ, సి. హెచ్. నారాయణరావు, రాజ్‌బాబు, రాజశ్రీ, విజయనిర్మల, సూర్యకళ, లీలావతి, మీనాకుమారి, గంగారత్నం మొదలగు నటీనటులు పాల్గొంటారు. మాటలు-పాటలు : శ్రీ శ్రీ. సంగీతం మంటపాల. నృత్యం కె. యస్. రెడ్డి: కళ వాలి. ఛాయ : సి. నాగేశ్వరరావు. దర్శకత్వం దయానంద్ ఈ చిత్రంలో రాజశ్రీ ద్విపాత్రాభినయం ఒక ప్రత్యేకత. నిర్మాత శ్రీ కె. నాదమునిని నాలుగునెలల్లో ఈ చిత్రాన్ని పూర్తి చేయాలనే సంకల్పముతో కృషిచేస్తున్నారు.

'శ్రీ శ్రీ శ్రీ మర్యాదరామన్న'లో రాజశ్రీ

"ప్రాణమిత్రులు"

పద్మశ్రీవారు నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య మొదలగువారితో నిర్మించిన "ప్రాణమిత్రులు" సాంఘిక చిత్రం ఎడిటింగు జరుగుతూ వుంది. రీ-రికార్డింగ్ ఈ నెల 10 వ తేదీనుండి జరుగుతుంది.

ఏప్రిల్ నెలాఖరునగాని, మే నెల ప్రారంభంలోగాని శ్రీ ఫిలింస్‌వారు ఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల చేయుటకు సన్నాహాలు చేస్తున్నారు.

కొన్ని గీతాల నత్యద్భుతంగా పాడి తమ చిత్రజీవితానికి సోపానాల నమర్చుకొన్నారు. శ్రీ ఎ. వి. మెయ్యప్పన్ నిర్మించిన "నాగుల చవితి"లో శ్రీ నాగేంద్రరావుకి శ్రీ ఎ. బి. శ్రీనివాస్ పాడిన పాటలు విశేష జనాదరణ నందుకొన్నవి. అప్పటినుంచి శ్రీ ఎ. బి. శ్రీనివాస్ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ చిత్రాలలో వివిధ గీతాలను పాడుతూ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. తొలిసారిగా మధుర గాయకి శ్రీమతి భానుమతితో కలసి "వివాహబంధం" చిత్రంలో 'సీటిలోన నింగిలోనసీవేవున్నావులే' అన్న ద్విగళ గీతం పాడారు. అలాగే "నైటింగేల్ ఆఫ్ ది నార్త్" అయిన శ్రీమతి లతా మంగేష్కర్‌తో ద్విగళగీతం "వందాకె హోగా ఓ ప్యారా" "మైభీ లడ్కీ హూం" చిత్రంలో పాడారు.

తెలుగులో "మంచి మనిషి"లోని 'ఓహో గులాబి బాలా', "ఆడబ్రతుకు"లోని 'కనులు పలుకరించెను', 'బుజ్జి బుజ్జి పాపాయి', "ఇల్లాలు"లోని 'అంద మంటే నువ్వే', "లేనె మనసులు" లోని 'ఏం ఎందుకని' "పెళ్లి తాంబూలం" లోని "వక్కాని ఓ జాబిల్లి", "కానిస్టేబుల్ కూతురు"లోని వెన్నెలంటేల నాపై కోపం', "లేత మనసులు" లోని 'అందాల ఓ చిలుకా' మున్నగు మరల, మరల వినాలనిపించేవారి పాటలు వారిని ఉన్నతస్థానాన్ని అందుకొనేలా చేసినవి.

అలాగే తమిళం, కన్నడ, మలయాళంలో కూడా కొన్ని మంచి పాటలున్నవి.

ఆయన ఉదార హృదయులు. హాస్య సంభాషణాచతురులు. తీరిక వేళల్లో వారు వ్రాసే రచనలు హాస్యధోరణిలో పాఠకులను విశేషంగా రక్తికట్టిస్తుంటవి. ఈ మధ్య కాళహస్తిలో మనస్సాన్నం పొంది "వుంటావ సరస్వతి" "నాసక్రామాట్" అన్న బిరుదు పొందారు. దేశరక్షణనిధికి శ్రీ ధర్‌ట్రూపులో వెళ్ళి ప్రదర్శనల్లో పాల్గొన్నారు.

— ఎ. ఎస్. బి.

రెండు అశ్రువులు

(కవ పేజీ తరువాయి)

వడీంచనీ ఎవరో రమ్మని పిలిచేవారనీ. తెల్లవారేసరికి పెద్ద తెర ఒకటి వచ్చిందనీ ఆ తెరలో అంతా మెరిసలు తిరిగిపోయిందనీ. నలుగురూ కూడేసరికి ప్రాణమే పోయిందనీ.

మునికి అంతలావు విచారంలోను మనసులో వింత వింత ఆలోచనలు మెదిలినయ్.

బ్రతికున్న మంగి దెయ్యమెలా అవుతుంది! అర్థంకాలేదు మునికి.

రాజయ్య అంతమందిలోను "బతికున్న వుడు మంగిని వీడు పాడించాడు. నడ్డి పోయి మంగి వీడిని పాడించింది" అని అన్నారు

ముని చిరునవ్వు నవ్వాడు, బాదినవ్వు ఎవరికీ అర్థంకాలేదు! ముని ఆ నవ్వు రహస్యం బయట పెట్టనులేదు! పోనీ మంగైనా గుట్టుగా బ్రతుకుతుందని తలబాడు. ఒక కంట మంగి బ్రతికి ఉన్నందుకు రెండో కంట, అంజి చనిపోయినందుకు రెండురకాలయిన అశ్రువులు రాల్చాడతను"

సికింద్రాబాద్‌కాణ అఖిలభారత రెయిల్‌వే ఇంజనీరింగ్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం శ్రీ జి. ఎస్. నరసింహ అధ్యక్షతన ఇటీవల జరిగింది.

ఉగాది
సందర్భమున
మీ కందరికి
యివియే
మా శుభాకాంక్షలు



రాజు మోటార్ స్టోర్సు
KING OF GEEPSPARES
గవర్నరుపేట
విజయవాడ-2
పో. బా. నెం. 802
గ్రామ్స్: Evergreen
ఫోన్ Off: 4111
రెసిడెన్సీ: 5777

ఉగాది శుభాకాంక్షలతో

Phone 35999&5666. Grams:PRINTERS.

నేషనల్ లితోప్రింటర్స్

ఫొటో ఆఫ్‌సెట్ ప్రింటర్స్
గాంధినగరం విజయవాడ-3.

NLP

పోస్టర్లు
క్యాలండర్లు
లేబుల్స్
షోకార్డులు
మొదలగునవి
ప్రింటుచేయుట
వార్నిషింగు చేయుట,
సకాలంలో సప్లై చేయుట.
మా ప్రత్యేకత.

మార్క్సిస్టు లెనినిస్టు మూల సూత్రాలు

	పేజీలు	రు. పై.
1. గతితార్కిక భౌతికవాదం	250	1-50
2. చారిత్రక భౌతికవాదం	194	1-50
3. పెట్టుబడిదారీవిధానపు అర్థశాస్త్రం	194	1-50
4. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సిద్ధాంతం, ఎత్తుగడలు	398	1-50
5. సోషలిజం, కమ్యూనిజం	421	1-50

ప్రథమ ముద్రణ అంతర్జాతీయ కమ్యూనిస్టు వ్రగతిశీల, ప్రజాతంత్ర ఉద్యమం ప్రశంసలను పొందగలిగింది. ఇది తమకు ఎంతో సహాయకరంగా వుందని అనేకమంది మార్క్సిస్టు వ్రచారకులు, అభ్యాసకులు ఉగ్గడించారు. ఒక సమగ్రమైన శాస్త్రంగా మార్క్సిజం, లెనినిజాన్ని సులభగ్రాహ్యమైనరీతిలో శాస్త్రీయ పద్ధతిలో ఈ గ్రంథాలు వివరిస్తున్నవని వారు మెచ్చుకొన్నారు. "మొదటి ముద్రణ స్వదేశ, స్వదేశాలలో ఎట్టి మార్పు రాకుండా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలోను సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు 22 వ మహాసభ ఆమోదించిన ఇతర డాక్యుమెంట్లలోనూ గల అమూల్యమైన భావాలను పొందుపర్చటం ద్వారా రెండవ ముద్రణ మరింత పరిపుష్ట మొనర్చబడింది. మొదటి ముద్రణపై పత్రికలు ప్రకటించిన సమీక్షలలోను, పాఠకులు లేఖలలో వెలిబుచ్చిన సూచనలను దృష్టిలో ఉంచుకొని రెండవముద్రణ రూపొందించబడింది.

పోస్టేజి అదనం — ప్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజార్, హైద్రాబాద్

ఉమ్మడికుటుంబం'లో విజయలక్ష్మి - రామారావు

ADMADE